News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :242 | ఖమ్మం | ఆదివారం అక్టోబర్ 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అమెరికాలో కాల్పులు.. నలుగురి మృతి, పలువురికి గాయాలు



- మిసిసిపీలోలోని లేలాండ్ పట్టణంలో ఘటన
- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహణ
- మ్యాచ్ అనంతరం ప్రజలు గుమికూడిన సమయంలో చోటు చేసుకున్న కాల్పులు

అమెరికాలోని మిసిసిపీ రాష్ట్రంలో అర్ధరాత్రి కాల్పుల కలకలం రేపాయి. లేలాండ్ పట్టణంలో జరిగిన ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, పది మందికి పైగా గాయపడ్డారు. మిసిసిపీ రాష్ట్ర సెనేటర్ డెరిక్ సిమ్మన్స్

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... పిల్లి!

- సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు, పిల్లి అని హరీశ్ రావు ఎద్దేవా
- ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపుపై సీఎం మౌనం వహించడంపై తీవ్ర విమర్శ
- కర్ణాటకకు వెళ్లినా కృష్ణా జలాల గురించి మాట్లాడలేదని ఆరోపణ
- ఢిల్లీకి బ్యాగులు మోయడమే రేవంత్ పని అంటూ సెటైర్
- పొరుగు రాష్ట్రాలు నీళ్లు ఆపుకుంటే మన పరిస్థితి ఏంటని ప్రశ్న

వివరాలు 2లో..

# బనకచర్లను అడ్డుకుని తీరుతాం

హరీశ్‌రావుది అసత్య ప్రచారం
మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి చుక్క నీరు వాడకున్నా రికార్డ్ స్థాయిలో పంట

- కృష్ణా నదీ జల వాటాల్లో రాజీపడబోం
- ఆల్మట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్నం
- బనకచర్లను ఎట్టి పరిస్థితిలో కట్టనీయం
- 299 టీఎంసీలకు ఒప్పుకున్నది గత సర్కారే..
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మాతృవియోగం పొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని.. ఉత్తమ్ మరో మంత్రి సీతక్కతో కలిసి శనివారం హనుమకొండలో పరామర్శించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడారు. "బనకచర్లపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా తెలంగాణ అభ్యంతరాలు తెలిపాం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ మేం ఆలమట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్నాం. బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాశయాల్లో తెలంగాణకు నష్టం జరగడానికి కారణం భారాసయే. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై మేం ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించాం. ఈ విషయంలో రాజీ పడబోం' అని ఉత్తమ్ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి ఒక్క చుక్క నీరు వాడలేదని.. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బారేజ్?ల నుంచి నీటిని ఎత్తిపోయాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిరూపయోగంగా ఉన్నప్పటికీ వరి సాగులో తెలంగాణ రికార్ట్ సృష్టించిందన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్నా రాష్ట్రంగా

వివరాలు 2లో..

## ఏపీ నుంచి సింగపూర్ కు ఇండిగో విమానం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



- నవంబర్ 15 నుంచి సింగపూర్ సర్వీస్ ప్రారంభం
- వారానికి మూడు రోజులు సర్వీసును నడపనున్న ఇండిగో సంస్థ
- ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

వివరాలు 2లో..

# రైతుల ఆదాయం పెంచుతం



### దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గిస్తం

పదేండ్లలోనే రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు
దిగుమతులపై ఆధారపడొద్దు
వాణిజ్య పంటలనే పండించండి
ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభోత్సవంలో మోదీ

వివరాలు 2లో..



## ఠాగూర్ ప్రస్తావనతో ఆశ్చర్యానికి గురిచేసిన ఆఫ్ఘన్ మంత్రి

- ఏడు రోజుల భారత పర్యటనలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి
- ఠాగూర్ 'కాబూలీవాలా'ను ప్రస్తావించి ఆకట్టుకున్న వైనం
- విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కీలక భేటీ
- కాబూల్‌లోని టెక్నికల్ మిషన్‌ను రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్
- తమ భూభాగాన్ని ఇతరులపై వాడబోమని ఆఫ్ఘన్ హామీ
- ఉత్తరప్రదేశ్‌లోని దారుల్ ఉలూమ్ దేవబంద్ సందర్శన

భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సంబంధాలు కేవలం రాజకీయ, ఆర్థిక పరమైనవి కావు.. శతాబ్దాలుగా పెనవేసుకున్న సాంస్కృతిక బంధం కూడా ఉందని ఆఫ్ఘన్ విదేశాంగ

వివరాలు 2లో..

## నా శాఖలో పొంగులేటి పెత్తనం.. మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు

తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కార్యాలయానికి వారు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ములుగు జిల్లా మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనుల టెండర్లలో పొంగులేటి జోక్యం చేసుకున్నారని ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం!




- హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం
- కాంగ్రెస్ నేతల జూమ్ సమావేశంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది సింఘ్వీ

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారు

- జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్
- నవీన్ యాదవ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన మల్లు భట్టివిక్రమార్క
- ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలని ఆకాంక్ష



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అద్భుతమైన ఆధిక్యంతో గెలుపొందడం ఖాయమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ప్రకటించిన తర్వాత ఆయన భట్టివిక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ పార్టీ

వివరాలు 2లో..

# రైతుల ఆదాయం పెంచుతం దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గిస్తం

భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే వరి, గోధుమ పంటలతోపాటు ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని ఆయన తెలిపారు.భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని మోదీ అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోందని తెలిపారు. వీటన్నింటినీ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు వేయించలేదని, అలాంటి ప్రాంతాలను తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందని అన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని, పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారు

మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల సన్నాహాలు, ప్రజల అభిప్రాయాలు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నవీన్ యాదవ్‌కు మల్లు భట్టి విక్రమార్క పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## అమెరికాలో కాల్పులు.. నలుగురి మృతి,

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనను ధృవీకరించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా అక్కడ ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించారు.మ్యాచ్ అనంతరం ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడారు. ఆ సమయంలో కాల్పులు చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని రాష్ట్ర రాజధాని జాక్సన్ నగరంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాల్పులకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని నగర మేయర్ జాన్‌లీ ఒక వార్తా సంస్థకు వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నట్లు లేలాండ్ పోలీస్ డిపార్టుమెంట్ తెలిపింది.

## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం!

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను, ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతినివ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరనుంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనుంది. జీవో 9ను అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని భారత అత్యున్నత న్యాయస్థానాన్ని కోరనుంది.సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై కాంగ్రెస్ నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో కూడా మాట్లాడారు. ఇటీవల హైకోర్టులో ప్రభుత్వం తరఫున సింఘ్వీ వాదనలు వినిపించారు.

# ఏపీ నుంచి సింగపూర్ కు ఇండిగో విమానం

విజయవాడ-సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీసును ఇండిగో సంస్థ మరి కొద్ది రోజుల్లో ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ సర్వీసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.విజయవాడ నుండి వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని, నవంబర్ 15 నుండి ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్‌లోని చాంగీ విమానాశ్రయానికి వారానికి మూడు సార్లు నేరుగా ఈ విమాన సర్వీసు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది జూలై 28న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చిందని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే ఈ సర్వీసును ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు తన విజన్‌ను స్పష్టంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో అంతర్జాతీయ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ప్రాంత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థి సంఘాలు ఈ సర్వీసు పట్ల ఆసక్తిగా ఉన్న నేపథ్యంలో, వారి అభ్యర్థన మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించడంతో నూతన విమాన సర్వీసు ఏర్పాటుకు రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకున్నారు.

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ సౌకర్యం తెలుగు ప్రవాస భారతీయులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వ్యాపార, సాంస్కృతిక బంధాలను మరింత బలపరుస్తుందని శ్రీ సాంస్కృతిక కళాసారధి సింగపూర్ అధ్యక్షుడు రత్నకుమార్ కవుటూరు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# బనకచర్లను అడ్డుకుని తీరుతాం

తెలంగాణ రికార్డులకెక్కిందని చెప్పారు. శనివారం (అక్టోబర్ 11) మంత్రి ఉత్తమ్ హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. కృష్ణా, గోదావరి జలాల వాటాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ వ్యతిరేకమని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పామని గుర్తు చేశారు. అలాగే.. కర్నాటకలో ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంపుకు కూడా మేం వ్యతిరేకమని పునరుద్ఘాటిం చారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమున్న తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ తీసుకోవచ్చని.. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసిందే కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కానీ కృష్ణ జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా కోసం మేం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కృష్ణా బేసిన్?లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రమే నిర్మించిందన్నారు.సమావేశంలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు, మాధవరెడ్డి, రామచంద్రునాయక్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... పిల్లి!

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. "నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## నేడు విశాఖలో మంత్రి నారా లోకేశ్ పర్యటన..

మొదటి పేజీ తరువాయి

ప్రగతికి నాంది పలకనుందని భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. విశాఖ డేటా సెంటర్ల హబ్ గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేశ్... ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12వ తేదీన విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా నారా లోకేశ్... నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ) నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన

3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు

కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో

ంపాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

## ఠాగూర్ ప్రస్తావనతో ఆశ్చర్యానికి గురిచేసిన ఆఫ్ఘన్ మంత్రి

మొదటి పేజీ తరువాయి

మంత్రి మౌల్వీ అమీర్ ఖాన్ ముత్తాఖీ గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన ప్రఖ్యాత 'కాబూలీవాలా' కథను ప్రస్తావించగానే సభికులంతా భావోద్వేగానికి, ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఒక్క సంఘటన ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న లోతైన అనుబంధాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

భారత్‌లో ఏడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన ముత్తాఖీ, వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (విఐఎఫ్) నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారత విశ్లేషకులు, నిపుణులతో ముచ్చటించారు. ఈ సమావేశానికి ప్రముఖ మహిళా పండితులు కూడా పెద్ద సంఖ్యలో హాజరుకావడం విశేషం. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలను ముత్తాఖీ తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

పర్యటనలో భాగంగా శుక్రవారం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో ముత్తాఖీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు జైశంకర్ కీలక ప్రకటన చేశారు. అలాగే, ఆఫ్ఘనిస్థాన్‌కు 5 అంబులెన్సులను అందజేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, అభివృద్ధి, ప్రజల మధ్య సంబంధాలు, సామర్థ్య పెంపు వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

భారత్‌తో సత్సంబంధాలను తాము ఎల్లప్పుడూ గౌరవిస్తామని ముత్తాఖీ స్పష్టం చేశారు. తమ భూభాగాన్ని ఏ దేశానికి వ్యతిరేకంగా ఉపయోగించనీయబోమని ఆయన హామీ ఇచ్చారు. ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించినప్పుడు మొదట స్పందించింది భారతేనని గుర్తుచేస్తూ

ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన పర్యటనలో భాగంగా ముత్తాఖీ శనివారం నాడు ఉత్తరప్రదేశ్‌లోని చారిత్రక దారుల్ ఉలూమ్ దేవబంద్‌ను సందర్శించి, అక్కడి ఇస్లామిక్ పండితులతో చర్చలు జరిపారు. ఆఫ్ఘనిస్థాన్‌లో పాలన మారిన తర్వాత ఒక తాలిబన్ సీనియర్ నేత దేవబంద్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. ఆదివారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించి, సోమవారం ఢిల్లీలో భారత వ్యాపార, పారిశ్రామిక వర్గాలతో ఆయన సమావేశం కానున్నారు.

## రెడ్డిపల్లి లో ప్రీమియర్ లీగ్ మ్యాచ్





**అక్టోబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట** /చేగుంట మండల్ రెడ్డిపల్లి గ్రామంలో ఆర్ పిఎల్, (రెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్) నిర్వహించడం జరిగింది. ఈ ప్రీమియర్ లీగ్ లో మొత్తం ఏడు జట్లు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతికి 15000, రెండవ బహుమతి 7500 గా నిర్ణయించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో రెడ్డిపల్లి సీనియర్ జట్టు పాల్గొని మిగతా జట్లను ఉత్సాహపరచడం జరిగింది. ఆదివారం నాడు లీగ్ మ్యాచ్లు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్ సోమవారం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు, గణేష్ చందన్, ప్రవీణ్, రాజు, రంజిత్, ప్రశాంత్, విక్కీ ప్రశాంత్, రాజేష్ గౌడ్, గోపాల్ తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్ స్పాన్సర్స్ గా మంద బాల్ చంద్రం, చిన్నశన నరసింహులు, బోండ్ల నర్సింలు, డాక్టర్ మల్లేష్, బోయిని శ్రీకాంత్, చాకలి కుమార్ వ్యవహరించారు.

## మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

- అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు
- బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన
- పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి
- ఉల్లేపల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి



**సి కె న్యూస్ ప్రతినిధి మరిపెడ:** మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఉల్లేపెల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజా సేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్లు, ఎంపిటిసిలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు, తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మారిపోవడం, పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిల్లులు రాక, అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగ్భలాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని విస్మరించిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దయ్యబట్టారు. ప్రజలపై, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనియెడల ఓట్ల కోసం వచ్చే పాలకులను తండాలు, గ్రామాలలో అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.

## ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలుగా ఆర్ సాయిబాను.

- ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని సాయిబాను హామీ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 11,** కొత్తగూడెంకి చెందిన మహిళా నాయకురాలు ఎస్. గాయత్రి, ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ (రిజిస్టర్ నం: 609–2023) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా (స్టేట్ వైస్ ప్రెసిడెంట్) ఇటీవల ఎన్నికయ్యారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ ఆర్ సాయి బానుఈ సందర్భంలో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కారాని కి, సమాజంలో పారదర్శకత కోసం, సాధారణ ప్రజలకు ఆర్టిఐ చట్టం ద్వారా అందుతున్న న్యాయపరమైన రక్షణను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తాను. భవిష్యత్తులో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాను" అని అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ పదవి నన్ను మరింత బాధ్యతతో ముందుకు నడిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటాను. వారి ఆశలకనుగుణంగా పనిచేస్తాను" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా స్థానికులు, ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు, ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలకు ఆర్ సాయి బాను ధన్యవాదాలు తెలియజేసుకున్నారు

# హిందుత్వమే భారత్ ఆత్మ

- ధర్మరక్షణే మన కర్తవ్య మార్గం
- సమరసతతో సమాజానికి శాంతి
- సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్
- ఖమ్మం నగరంలో అయ్యప్ప అన్నప్రసాద వితరణ ప్రాంగణం ప్రారంభం



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** హిందుత్వమే భారతదేశపు ఆత్మ అని, ధర్మరక్షణే మన కర్తవ్య మార్గమని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ ఉద్ఘాటించారు. ధర్మరక్షణ అంటే కత్తి పట్టడం కాదని, సత్యాన్ని నిలబెట్టడం అని ఆయన స్పష్టం చేశారు. "మనిషి తనలోని చెడు ప్రవృత్తులను జయించి, పరమాత్మ సన్నిధిలో నిజాయితీగా నిలబడినప్పుడే అదే ధర్మరక్షణ" అని ఆయన పేర్కొన్నారు.

ఖమ్మం నగరంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి మార్గదర్శకత్వంలో, శ్రీ తాండ్ర మంజుల సేవా ట్రస్ట్ నిర్వహణలో ఏర్పాటైన అయ్యప్ప అన్నప్రసాద వితరణ ప్రాంగణం 17వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

హిందుత్వం అనేది మతపరమైన పదం కాదని, అది మన సంస్కృతి, మన చరిత్ర, మన నాడి అని అప్పాల ప్రసాద్ అన్నారు. హిందూ అంటే కేవలం ఆచారంలో ఉండేవాడు కాదని, ఆలోచనలో, ఆత్మలో భారతీయతను మోసేవాడని ఆయన వివరించారు. భారతదేశ ఔన్నత్యం హిందువుల జీవన విలువలతో కొనసాగుతోందని, ఈ దేశం యుద్ధాలతో కాకుండా యజ్ఞాలతో, ఆధ్యాత్మికతతో, దయతో నిలబడిందని ఆయన చెప్పారు. హిందువులు ఏకమైతే ఏదీ అసాధ్యం కాదని, ఐక్యతలోనే శక్తి ఉందని ఆయన పిలుపునిచ్చారు. సనాతన సంస్కృతిని రక్షించాలంటే ముందుగా హిందువులు తమలోని చిన్నచిన్న విభేదాలను విడిచిపెట్టాలని కోరారు. హిందుత్వం అంటే మరే వర్గాన్ని వ్యతిరేకించడం కాదని, అది మనుష్యత్వం, సేవా భావం, సహనం, ప్రతి మనిషిలో ఉన్న దేవత్వాన్ని గుర్తించడం అని అన్నారు.

**అన్నప్రసాద వితరణ ప్రాంగణం ప్రారంభం**

ఈ సందర్భంగా తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి మాట్లాడుతూ, అయ్యప్ప భక్తుల ఐక్యతే ఈ సేవా కార్యక్రమానికి ప్రాణం అని, భక్తుల కృషితోనే 17 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతోందని, అన్నదానం అనేది భక్తికి ప్రతిరూపం అని అన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ ప్రాంగణాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, బొమ్మన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, ఏ ఎస్ ఏ డి పి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేశవ గురుస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి, తెలంగాణ శబరిమల అనంతగిరి ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు తదితరులు కూడా ప్రసంగించారు. కార్యక్రమ అనంతరం ముఖ్య అతిథులను సన్మానించారు. అన్నదాన వితరణ ప్రాంగణం ప్రారంభం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వందల మంది అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఆత్మీయ కలయిక



- ఆదరించిన స్థలాన్ని మరువం
- రిటైర్డ్ చిత్తూరు డీవైఈఓ వాసు

**పలమనేరు, అక్టోబర్ 11, సి కెన్యూస్:** వృత్తిపరంగా పనిచేసినా, ఆదరించిన స్థలాన్ని తాము ఎప్పటికీ మరువమని, చిత్తూరు రిటైర్డు డివైఈఓ వాసుదేవ నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీ నందు 1990 – 2000 దశకములో పనిచేసిన ఉపాధ్యాయులు,ఉపన్యాసకులు ఆఫీస్ సిబ్బంది కలసి శనివారం ఆత్మీయ సమావేశం ఆ పాఠశాలలో నిర్వహించుకొన్నారు. అందరం కలసి ఒకరికొకరు యోగక్షేమాలు తెలిసికొని, ఆనాటి తీపిగుర్తులు నెమరు వేసుకొన్నారు. ఇందులో భాగంగా, అప్పటి సహచరులు చాలా మంది మరణించగా , వారందరిని ఒకసారి గుర్తు చేసుకొని, వారికి నివాళులర్పి%శీ%చారు. రిటైర్మెంట్ పొందిన వారు రిటైర్డ్ మెంట్ ముందు,తరువాత జరిగిన విషయాలను అందరితో పంచుకొని, సరదాగా చర్చించుకున్నారు.

ఈ సందర్భంగా, రిటైర్డు చిత్తూరు డివైఈఓ వాసుదేవ నాయుడు మాట్లాడుతూ.....మనం పనిచేసినపుడు వున్న భవనాలు, స్థల%శీ% కూడా లేదని, ఈ స్థలంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడడ%శీ% %తో, ఎందరో విద్యార్థులు ఇక్కడే చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదిగారన్నారు. ఈ పాఠశాలలో పనిచేసిన బదిలీ అయిన వారు రిటైర్డ్ అయినవారు ఈ కాంపౌండ్ లో ఆత్మీయ సమావేశంలో కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒకసారి మనల్ని ఆదరించిన ఇక్కడి స్థలాన్ని సందర్శి%శీ%చడంతో జన్మసార్థక మయ్యిందన్నారు. మరో సారి ఇక్కడ కలసి మంచి కార్యక్రమ%శీ% నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. చివర సన్మానాలు జరుపుకొని భోజన కార్యక్రమముతో ముగించారు.

ఇందులో గంగవరం యాదమరి మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, రుక్మిణమ్మ,సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రంగారెడ్డి, రిటైర్డు ఉపాన్యాసకులు సుధాకర పిళ్ళై,ఈశ్వర్ రెడ్డప్ప,గుణశేఖర్,రిటైర్డ్ ఎంఈఓ వెంకటరమణ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఆదెమ్మ, వసు%శీ%ధర,రామేశం,కేశవ పిళ్ళై,దుర్గాంబలతో పాటు ప్రస్తుత ఉపాధ్యాయులు నారాయణ బాబు,హరిప్రసాద్,వెంకట్రామయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈరోజు చింతకాని గ్రామంలో శ్రీ జలగన బోయిన కృష్ణ మనవరాలు అన్న ప్రసన్న కార్యక్రమమునకు విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించిన చింతకాని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే మజీద్ అలాగే శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ మెంబర్లు కొమ్మిని రామారావు దేశ బోయిన వెంకటేశ్వర్లు పెద్ద గౌండ్ల. వెంకట్ నారాయణ తూము బిక్షం. అలాగే ఈ చిన్నారుల తాతగారైన జలగన బోయిన కృష్ణకృష్ణ. కొమ్మని నాగేశ్వరరావు. తోము ప్రభాకర్ . కోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగినది

## నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో యోగ శిక్షణ

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి**

యోగా మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే శాస్త్రం అని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతిరోజూ యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయనీ, ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించే ఉత్తమ మార్గం యోగ అని ఆయన చెప్పారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు యోగా అభ్యాసం తప్పనిసరి చేస్తే, విద్యార్థుల మానసిక%–%శారీరక అభివృద్ధి సహజంగా జరుగుతుందన్నారు. యోగా గురువు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్యనమస్కారాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రేణుక, అమరబోయిన సురేష్ , శ్రీనివాస్, ప్రశాంతి, పుల్లారావు, సుధాకర్, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక పెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాధారాపు మల్లేశం ఎన్నిక.

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంపిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 11.** తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సి డబ్ల్యు ఎఫ్ ఐ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండల పరిధిలో మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు

ఈనెల 8 9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఈ మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో 12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు లేబర్ కోట్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని డిమాండ్ చేశారు భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ మండలంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

- రూ. 2.80కోట్లతో పట్టణ ప్రధాన రహదారుల పునర్నిర్మాణం.
- సింగరేణి నిధులతో చేపట్టనున్నపనులు.
- పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 11,**కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునర్నిర్మించాలని, మరమత్తులు చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో పునర్నిర్మించాలని, మరమత్తులు చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీసు- రోడ్డు, సింగరేణి హాస్పిటల్ రోడ్డు, బస్టాండు-త్రిమాత టెంపుల్ రోడ్లను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ.2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్ కె నగర కమిషనర్ సుజాత, సింగరేణి, ట్రాన్స్కో, మిషన్ భగీరథ అధికారులు సూర్య నారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి, అమీర్ తదితరులు ఉన్నార

## పాల్వంచ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్.

- రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించిన సొసైటీ అధ్యక్షులు కొత్వాల తోపాటు పాలకవర్గం సభ్యులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 11,**సహకార సంఘం కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం సందర్శించారు. రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాలకవర్గం సభ్యులు రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించారుఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహన రావు, కనగాల నారాయణరావు, సీఈఓ లక్ష్మీనారాయణ, లక్ష్మి, రురల్ ఆర్ ఐ నళిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

- స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 11,** ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్య సేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తి తో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి. అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామ రక్షా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 11,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ములోని మహా అన్నదానం కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి సంస్థ డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ మరియు డైరక్టర్ (ప్లానింగ్ , ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు పాల్గొని జనరల్ మేనేజర్ కార్యాలయ ములోని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను ఆచరించి అనంతరము వారు మహా అన్నదానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యత ను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు ఇతర విభాగాల అధిపతులు, అధికారులతో పాటు కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలకు హాజరై భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, అధికారుల సంఘం (సిఎంఓఏఐ) జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, కార్పొరేట్ నుండి డైరెక్టర్స్ తో పాటు వివిద విభాగల అధిపతులు, జిఎం (సిపిపి) ఏ.మనోహర్, జిఎం (ఈ%డ%ఎం) ఎన్. దామోధర రావు, జిఎం (ఈ%డ%ఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జిఎం (క్వాలిటి) కొత్తగూడెం రీజియన్ జే.వి.రమణ, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే.జి. తివారీ, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, హెచ్ఓడి (పర్సనల్) ఈఈ ఏ.జే.ఎం. మురళీధర్ రావు, ఎస్ఓటు డైరెక్టర్ (ఆపరేషన్స్) బి. రవీందర్, ఎస్ఓటు డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్) సబ్బాని లక్ష్మణ్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణరాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇతర కొత్తగూడెం ఏరియాలోని విభాగాల అధిపతులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, సూపర్వైసర్, ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసిన, కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్టోబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట /** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి.

చేగుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మితంగా తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు, ప్రజలకు నిత్యం, రోగులకు అందుతున్న వైద్య సేవలపై దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు.మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరా తీశారు

పల్లె దవాఖానను పరిశుభ్రంగా ఉండాలి మరియు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ తడిసిన మల్లారెడ్డి అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన




- బండి ఉప్పలయ్య గౌడ్ బిజెపి నాయకులు


**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**కాషాయ యోధుడు
యువతకు ఆదర్శవంతుడు
కరుడుగట్టిన హిందుత్వ వాది
జనం మెచ్చే గుణం ఉన్నోడు
రేపటి భవితకు ఆదర్శవంతుడు
మంచిని ప్రేమించేవాడు
స్నేహానికి ప్రతిరూపికుడు
శత్రువుని కూడా పలకరించే గుణం ఉన్నోడు
తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్
భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి
శ్రీ తడిసిన మల్లారెడ్డి అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

## గోవిందాపురం(ఎల్ ) గ్రామంలో క్రైస్తవ మందిరం కూల్చడం పై పలు అనుమానాలు..



**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి**
పేద దళిత ప్రజల భూములను లక్ష్యంగా చేసుకొని దాడులకు తెర లేపింది ఎవరు?
తెలంగాణ ప్రభుత్వం 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణమే ఓ వరమా..
గతంలో వేటికీ పనికిరాని భూములకు భారీ మొత్తంలో రెక్కలు...
పది లక్షల కూడా పలకని ఎకరం భూమి నేడు కోటి రూపాయల వరకు పలికే అవకాశం.
నాలుగు గ్రామాలను కలుపుతూ ఏర్పడిన రింగ్ రోడ్...
చుట్టుపక్కల భూములపై రియల్టర్ల కన్ను పడిందా
ఆక్రమంలోనే చుట్టూ ఉన్న భూములను కాజేసేందుకు స్కెచ్ నడుస్తుందా చర్చి నిర్మాణం కూల్చడానికి కారణం ఇదే అయి ఉంటుందా రియాల్టర్లకు సహకరిస్తున్నది ఎవరు ?కంటి తుడుపు చర్యగా అధికారుల సందర్శన .
ప్రశ్నించాల్సిన మత సంఘాల మౌనానికి కారణం ఏమిటి
అధికారుల అలసత్వానికి కారణం ఏమై ఉంటుందో అని స్థానికుల గుసగుసలు..
చేస్తున్నది ఎవరు చూస్తున్నది ఎవరు... అని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు

## భట్టి విక్రమార్క చొరవతో నెరడ గ్రామం లోని ఆంజనేయ స్వామి గుడికి దేవాదాయ శాఖ నుంచి దూప దీప నైవేద్యం కింద నెలకు 10000 రూ...



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Endowments) Department – Extension of Dhoopa Deepa Naivedyam Scheme to the eligible temples in the State - Orders – Issued.

REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT

G.O.Rt.No. 523 Dated:27.09.2025.
Read the following:

1) Govt., Memo.No.31321/Endts.I/2024-1, Dated:05-03-2025
2) From the Commissioner (FAC), Endowments Department, Telangana, Hyderabad Letter Lr.No.F3/16409/2024, Dated: 6.1.2025 & 18.08.2025.

ORDER:

In view of the orders issued in the Memo 1st read above, and the list of eligible temples furnished by the Commissioner of Endowments Department in the letter 2nd read above, Government after careful examination, hereby extend Dhoopa Deepa Naivedyam Scheme to the following temple:

| Name of the applicant | Name of Temple |
|---|---|
| Inguva Giri Prasad, S/o Vishnu Sharma | Sri Anjaneya Swamy Temple, Nerada Village, Chinthakani mandal, Khammam District |

The Commissioner of Endowments Department shall take further necessary action, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Endowments Department, Telangana, Hyderabad.
Copy to:
The PS to Hon'ble Minister, Endowments.
The PS to Principal Secretary to Government, Revenue (Endowments) Department.
Sf/Scs.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి:**చింతకాని మండలం నెరడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం కు దూప దీప నైవేద్యం దేవదాయ శాఖ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరు అయినది స్వామి వారి పూజా కార్యక్రమాలకి ప్రతి నెల 10,000 వేలు రూపాయలు దేవదాయ శాఖ నుంచి అందనున్నాయి 60 సంవత్సరాల పురాతన ఆంజనేయస్వామి దేవాలయానికి మంజూరు చేసినందుకు భట్టి విక్రమార్కకు గ్రామ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు నెరడ గ్రామ ప్రజల తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బోరబండ డివిజన్ కోఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక గౌడ్ నియామకం



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)అక్టోబర్ 11:**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నికకు బోరబండ డివిజన్ కోఆర్డినేటర్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ ను యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ నియమించారు. ఈ సందర్భంగా పెద్దగోని మౌనిక గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేస్తానని, అదేవిధంగా ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలని మౌనిక గౌడ్ తెలియజేశారు.ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ కి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ కి, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ కి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి కి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి కి, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కి మౌనిక గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## తంగేళ్లపల్లి వారి పెండ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 11.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. పెద్ద అంబర్ పెట్ నిధి కన్వెన్షన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్ కుమార్తె వివాహంలో హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన వెంట వలిగొండ మండల నాయకులు కాంచన పెల్లి యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కజంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారులి

## పల్లె పహాడ్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సుంకరి పరుశరాములు తల్లి మరణించినది తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :పల్లెపహాడ్ గ్రామములో మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు గారి తల్లి మరణించినది తెలుసుకొని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు
. సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ నాగేష్ గారి తండ్రి మచ్చ వెంకటయ్య గారు ఇటీవల మరణించారు వారి కుటుంబాన్ని కూడా మాజీ శాసనసభ్యులు పరామర్శించారు..
ఈ కార్యక్రమంలో గుండాల మండలం మాజీ జడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్ మాజీ అధ్యక్షులు మిరియాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, సుంకరి అంజయ్య, ఆకుల వెంకయ్య, సుబ్బురు కనకయ్య, సుంకరి సురేందర్, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, గజ్జలి పరశు రాములు, మండల %ఎతీంజ% సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల ఉపేందర్, ఆకుల నరేష్, కాలే సురేష్, తదితరులు పాల్గొన్నారు గజ్జెల్లి యాదగిరి, ఆకుల ప్రభాకర్, గజ్జెల్లి యాదగిరి, గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు

## సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుక

పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు గారు మాట్లాడుతూ ప్రతి బాలిక మహాలక్ష్మి అని బాలికల పట్ల చిన్నచూపు తనం ఉండకూడదని అందరు బాలికల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు అలాగే బాలికల పట్ల జరిగే అన్యాయాల పట్ల దోషులను కఠినంగా శిక్షించాలని వారిపై జరిగే అన్యాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు .
ప్రతి బాలిక ఆ ఇంటి ఆణిముత్యం కావున బాగా చదివించి మంచి అభివృద్ధి , పేరు ప్రఖ్యాతలు పొందాలని మనస్ఫూర్తిగా బాలికల పైన తన కున్న ఆప్యాయతను తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య , వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీ కులాల రిజర్వేషన్ పై పెట్టిన దృష్టి.



- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ పై ఎందుకు పెట్టట్లేదు.
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదం.
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది.
- ఏజెన్సీ ప్రాంత ఎస్సిల రిజర్వేషన్ తొలగించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య.
- గొల్లపల్లి దయానందరావు, బొమ్మెర శ్రీనివాస్ ఖండించారు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 11, పాలన సౌలభ్యం కోసం పేరుపడ్డ తెలంగాణ రాష్ట్రం లో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన రాజకీయ రిజర్వేషన్ ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు దామాషా ఆధారంగా అమలు చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని ఖండించారు.ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకులు మరియు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ గౌరవ సలహాదారు గొల్లపల్లి దయానంద రావు. అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు లేకుండా జనరల్ లో కలిపి తప్పిదం చేసిందని. అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ 42 శాతం అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజ్యాంగం కల్పించిన స్థానిక రిజర్వేషన్ మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో ప్రభుత్వాలు వివక్షత,ఆంక్షలు విధించడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా ఖండిస్తు న్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యధిక నిరు ద్ పేదలు దళితులేనని ఆవేదన వ్యక్తం చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి దాటివేస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ హక్కులు పేద ప్రజలకే దక్కాలన్నదే రాజ్యాంగ సూత్రమని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే ద్వారా నీతో కొనసాగితే వచ్చే ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు ద్వారానే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భూమి పుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్డి రషీదు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ వేల్పుల భాస్కర్,ఇండికాపల్లి శంకర్, మంద వెంకటేశ్వర్లు, కన్నం చంద్రయ్య, సలిగంటి కొమరయ్య, స్వామి, రాజకుమార్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చర్చిని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి కాంగ్రెస్ పార్టీ



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :గోవిందపురం గ్రామంలో లక్ష్మీపురం రెవిన్యూ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ సమీపంలో 401 ప్రభుత్వ భూమి లో కొత్తపల్లి రాంబాబు గత మూడు సంవత్సరాల నుంచి రేకుల షెడ్ నిర్మించుకొని సంఘం ఏర్పాటు చేసుకొని ప్రార్థన నిర్వహిస్తున్నాడు అక్కడ కాంక్రీట్ తో శిలువను కూడా నిర్మించుకున్నాడు గురువారం రాత్రి 9:30 సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు జెసిబి సాయంతో వచ్చి అక్కడున్నటువంటి ఏసుప్రభు సిలువను రేకుల షెడ్డు ను ధ్వంసం చేశారు సిలువను ఎన్ఎస్పి కాలంలో వేయడం జరిగింది ఈ సంఘటనలు జరగడం దురదృష్టకరం ఈ గ్రామం అసలే సమస్యాత్మక గ్రామముగా ఉన్నది ఇలాంటి చర్యలు శాంతి భద్రతలు విఘాతం కల్పించడానికి కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఇలాంటి సంఘటన ప్రోత్సహిస్తుంది ఈ సంఘటనలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ఇలాంటి సంఘటనను ప్రోత్సహించిన దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ వారిని అధికారులను కోరుకుంటున్నాము

## ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌కు ప్రమోషన

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎం.డి. అబ్దుల్ కలీక్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు ఆయనకు వచ్చిన ప్రమోషన్ అనంతరం అదే ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. సీఐ మురళి ఉన్న స్థలంలో పని చేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అబ్దుల్ కలీక్ తెలిపారు. పోలీసు సిబ్బంది, సహచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి...



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి మౌళిక వసతుల కల్పన
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 42వ డివిజన్ లో సీసీ రోడ్లు, డ్రైయిన్, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్- 11:అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 42వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ సాధారణ, టియుఎఫ్ఐడిసి నిధులు 92 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్ లు, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, బెస్ట్ అవెలెబుల్ స్కూల్ విద్యార్థులు, ఫీజు రిఅంబర్స్ మెంట్ సమస్యలను మంత్రి వర్గ క్యాబినెట్ లో చర్చించామని, గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, స్థానిక కార్పోరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా గాదాముల పై ఎస్సై తారక్ తనిఖీ



నాతవరం సికె న్యూస్ ప్రతినిధి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఎస్ఐ వై.తారకేశ్వరరావు శనివారం బాణాసంచా నిల్వ మరియు విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. నాతవరం గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న లైసెన్స్ "అయ్యప్ప ఫైర్‌వర్క్స్" గోదాము మరియు విక్రయ కేంద్రాలను, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో కలిసి వై.తారకేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అనే అంశంపై తనిఖీలు నిర్వహించడంతో పాటు, ప్రమాద పరిస్థితుల్లో సిబ్బంది తక్షణ స్పందన చూపేలా "ఎమర్జెన్సీ డ్రిల్" కూడా నిర్వహించారు.జిల్లా ప్రజల భద్రత కోసం బాణాసంచా తయారీ, నిల్వ, విక్రయ కేంద్రాలు తప్పనిసరిగా అన్ని భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్ఐ వై.తారకేశ్వరరావు గారు సూచించారు.

## ఈ నెల 13 నుండి 10 రోజుల పాటు నగరంలో యజ్ఞంలాగా పారిశుద్ధ్య పనులు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నగర వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి
- ప్రధాన రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి
- ఖమ్మం నగరంలో కాలినడకన తిరుగుతూ, పారిశుద్ధ్య నిర్వహణ, మట్టి తొలగించే యంత్రాల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -11:
నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈ నెల 13 నుంచి పది రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
నగరంలో శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి బైపాస్ రోడ్, సారధినగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్ ల నందు కలినడకన తిరుగుతూ జిల్లా కలెక్టర్ పర్యటించారు. రోడ్ లకు ఇరువైపులా సైడ్ డ్రైన్ లు, చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి పేరుకుపోయిన రోడ్డులను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకపోయిన మట్టిని శుభ్రపరిచే అధునికమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ
ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్ల లో ఏ ప్రాంతంలో ఎంతమేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలని అన్నారు.
మున్సిపల్ శాఖ లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే ముందు, శుభ్రం చేసి తర్వాత ప్రజలకు తేడా తెలిసేలాగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు కార్మికులు, జెసీబీలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.
నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ ల పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు.
రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లు, కూడలిలు, డివైడర్ లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా, అధునిక టెక్నాలజీ జోడించి నిర్దిష్టమైన మరమ్మత్తు పనులు చేయాలని, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ యజ్ఞం లాగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు కొనసాగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ లు, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, తిరుమలాయపాలెం, అక్టోబర్-11:** పేదల పక్షపాతి, పేదవాడికి అండగా, పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. అన్నారు. విద్య, వైద్యానికి ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామా శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

కూసుమంచి మండలంలోని మునిగేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామా శ్రీను తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఈశ్వరమధారం గ్రామంలో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడులో రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గుర్రాలపాడు, రెడ్డిపల్లి, ఏదులాపురంలలో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలు, పుట్టిన రోజు వేడుకకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో, ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వీడియోస్ కాలనీలో ఇటీవల గుడవర్తి శ్రీనివాస్ తండ్రి గుడవర్తి రామారావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నేలకొండపల్లి, అక్టోబర్-11:** రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు, సంక్షేమ ఫలాలు అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ. 2.60 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ముజ్జుగూడెం గ్రామంలో 3.68 కోట్ల రూపాయలతో వివిధ రోడ్లు మంజూరు చేసుకొని కొన్ని పూర్తి చేసుకున్నట్లు, కొన్ని టెండర్ దశలో ఉన్నాయని అన్నారు. పైనంపల్లి గ్రామంలో 12.59 కోట్లతో రోడ్లు, వివిధ అభివృద్ధి పనులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వమని, ప్రజలు ఆదరించి, ప్రభుత్వానికి వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద లో సంస్థ గోశాల ప్రారంభం

- వివేకానంద సంస్థ సేవలను అభినందించిన సుధాకర్





**విశాఖ దక్షిణం, సీ కే న్యూస్ ప్రతినిధి,** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, ఆరోగ్యశ్రీ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 35వ వార్డు కార్పొరేటర్ మరియు జి.వి.ఎం.సి మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు విల్లూరి భాస్కరరావు
వివేకానంద లో సంస్థ గోశాలకు ఆర్థిక సహాయం అందించారు. శనివారం శ్రీ స్వామి వివేకానంద సంస్థలో గోశాల ప్రారంభ కార్యక్రమంలో ఇద్దరు నేతలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మాట్లాడిన సుధాకర్, వివేకానంద సంస్థ రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈనాడు గోమాతల గోశాల నిర్మాణానికి అవకాశం కల్పించినందుకు అభినందిస్తున్నామని తెలిపారు. అలాగే ట్యూషన్ విద్యార్థులకు వివేకానంద ప్లాంకులను అందజేశారు. భాస్కరరావు మాట్లాడుతూ, ఏ సేవా కార్యక్రమంలోనైనా ముందుండి సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు అప్పారావు, సభ్యులు అప్పలకొండ, మహిళా సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి, సుజాత, రత్న, ట్యూషన్ విద్యార్థులు, కూటమి నాయకులు మైలపిల్లి శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు ధనేష్, మంగరాజు ,తిత్తి సాయి బలరాం, అబ్దుల్ అనీఫ్, బషీర్, గోవిందమ్మ, సంస్థ నిర్వాహకులు సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 39 వార్డులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం సీ కే న్యూస్ ప్రతినిధి,** 39వ వార్డులో చిలకపేట యూత్ మరియు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి 8వ వార్షికోత్సవం లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పందిరి లో ఏర్పాటుచేసిన దుర్గమ్మవారిని దర్శించుకుని అనంతరం అన్న సమారాధన కౌంటర్ ను ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వయంగా వడ్డించారు. అనంతరం రాణి బొమ్మ జంక్షన్ వద్ద శ్రీ కనకదుర్గ ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కౌంటర్ ను ప్రారంభించి భక్తులకు కాసేపు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన పెద్దలు, కీర్తిశేషులు కదిరి అప్పారావు నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పారావు ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు వారి యొక్క సేవా దృక్పథంపై కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్, మాజీ ఎస్.కె.ఎం.ఎల్ చైర్మన్ సింహాచలం స్థానిక కూటమి వార్డు అధ్యక్షులు తాతరాజు, దానేస్, పార్టీ నేతలు తాతారావు ,ప్రణీత్ , బిగ్ బాస్, లడ్డు బాయ్, హనీఫ్, సీనియర్ నాయకులు జగదీష్ మరియు కూటమి స్థానిక వార్డు ఇన్చార్జ్ వేణు పాల్గొన్నారు.

# సుంకరబోయిన శ్రీశైలం మరణం గ్రామం ప్రజలు బంధువులు కన్నీటి వీడ్కోలు








**సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్ :** పరడ గ్రామం లో సుంకరబోయినశ్రీశైలం మరణ వార్త తెలుసుకొని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు తోటి సోదరులు మరణ వార్త విని శోకసముద్రంలో మునిగినారు శ్రీశైలం తోటి మిత్రులతో రాజకీయ నాయకులతో బంధుమిత్రులతో ఎంతో ఆప్యాయంగా గడిపేవారు నిరుపేద కుటుంబం అయినా శ్రీశైలం ఇద్దరు కుమారులు వారి బాగోగులు విద్య నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు నాదే బాధ్యతగా ధైర్యం చెప్పారు తోటి మిత్రులకు అతడు చేసిన సహాయానికి కొని ఆడారు అనారోగ్యంతో శ్రీశైలం మరణించడం ఎంతో బాధగా గ్రామ ప్రజలు అతనికి శ్రద్ధాంజలి ఘటించారు గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు తమ తోటి మిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# గ్రూప్ వేరైనా కిడ్నీ దానం

అవయవాల మార్పిడిలో దాత, గ్రహీతల రక్తం గ్రూపులు సరిపోవటం చాలా కీలకం. లేకపోతే రోగనిరోధక శక్తి దానిపై దాడికి దిగుతుంది. శరీరం అవయవాన్ని తిరస్కరిస్తుంది. మరి వేరే గ్రూపు అవయవాన్ని సార్వత్రిక రకంగా మారిస్తే? అందరికీ సరిపోతుంది కదా. యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా (యూబీసీ) పరిశోధకులు రూపొందించిన ప్రత్యేక ఎంజైమ్‌లు అలాంటి పనే చేస్తున్నాయి. వీటి సాయంతో ఏ గ్రూపు కిడ్నీని ఓ గ్రూపు రకంగా మార్చటమే కాదు, తొలిసారి ప్రయోగాత్మకంగా మార్పిడి చేశారు కూడా. ఇది సక్రమంగా పనిచేస్తుండటం మరింత విశేషం.రక్తకణాలు, అవయవాల రక్తనాళాల మీద యాంటీజెన్లనే సూక్ష్మ సూచికలుంటాయి. ఇవే రక్తం గ్రూపును నిర్ణయిస్తాయి. వేరే రక్తం గ్రూపు గలవారి కిడ్నీని అమరిస్తే, రోగనిరోధక వ్యవస్థ దాన్ని తప్పుడు యాంటీజెన్‌గా గుర్తించి, వెంటనే దాడి చేస్తుంది. సాధారణంగా ఓ గ్రూపును సార్వత్రికంగా భావిస్తారు. ఈ రకం అవయవాలను ఎవరికైనా అమర్చొచ్చు. కానీ ఓ గ్రూపు వారికి మాత్రం అదే రకం అవయవం అమర్చాలి. ఏ, బీ, ఏబీ రకం అవయవాలు వీరికి సరిపడవు. చిత్రమేంటంటే– కిడ్నీ మార్పిడి కోసం వేచి చూస్తున్నవారిలో సగాని కన్నా ఎక్కువమంది ఓ గ్రూపు వారే! దీంతో తగిన అవయవం దొరక్క చాలామంది ఏళ్ల కొద్దీ నిరీక్షిస్తుంటారు. దాతలు దొరికేలోపే కొందరు మరణిస్తుంటారు కూడా.నిజానికి ఇతర గ్రూపు కిడ్నీని సరిపోయేలా మార్చే ప్రక్రియలు అందుబాటులో లేక పోలేదు. కాకపోతే యాంటీబాడీలను తొలగించటానికి తీవ్రమైన చికిత్స అవసరం. గ్రహీత రోగనిరోధక శక్తిని అణచిపెట్టాల్సి ఉంటుంది. అదీ సజీవ దాతల నుంచే కిడ్నీ తీసుకోవాల్సి ఉంటుంది. తాజా విధానంతో ఇలాంటి ఇబ్బందులేవీ ఉండవు. గ్రహీతల స్వభావాన్ని కాకుండా అవయవాన్నే మార్చటం దీని ప్రత్యేకత. అందువల్ల మార్పిడి త్వరగా పూర్తవుతుంది. దుష్ప్రభావాలూ తక్కువే. మరణించిన దాతల రక్తం గ్రూపు సరిపడకపోయినా అవయవ మార్పిడి చేయొచ్చు. అందుకే ఈ కొత్త విధానం అవయవ మార్పిడి తీరును సమూలంగా మార్చేయగలదని, ఎందరికో కొత్త జీవితాన్ని ప్రసాదించగలదని ఆశిస్తున్నారు. ఎందుకంటే కిడ్నీ మార్పిడి కోసం చూస్తున్నవారు జీవన్మరణ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటారు. ప్రతి క్షణమూ అమూల్యమే.

ఈ ప్రక్రియ ఎలా పనిచేస్తుంది?ముందుగా దాత కిడ్నీని సుమారు రెండు గంటల సేపు ఎంజైమ్‌ల ద్రావణంలో ఉంచుతారు. అప్పుడు ఎంజైమ్‌లు యాంటీజెన్లను తొలగిస్తాయి. అనంతరం కిడ్నీని ప్రామాణిక పద్ధతుల సాయంతో నిల్వ చేస్తారు. అయితే ఈ ప్రక్రియకు కొన్ని పరిమితులు లేకపోలేదు. యాంటీజెన్లు కొన్నిరోజులకు తిరిగి పుట్టుకురావొచ్చు. ఇంకా సజీవంగా ఉన్నవారికి ఇలాంటి కిడ్నీని అమర్చలేదు. అయినప్పటికీ మున్ముందు ఈ ఎంజైమ్ ప్రక్రియకు అవయవాన్ని శరీరం తిరస్కరించకుండా చూసే మందులను సమ్మిళితం చేస్తే మంచి ఫలితం కనిపించే అవకాశముంది.

**పదేళ్లకు మించిన కృషి**

ఏ గ్రూపును నిర్ణయించే యాంటీజెన్లను తొలగించటం మీద యూబీసీకి చెందిన డాక్టర్ వితర్స్, డాక్టర్ జయచంద్రన్ కిళక్కేదతు పదేళ్ల నుంచే కృషి చేస్తున్నారు. ఈ యాంటీజెన్లను తొలగించే రెండు అత్యంత సమర్థమైన ఎంజైమ్‌లను గుర్తించటంతో వీరి అధ్యయనం కొత్త మలుపు తిరిగింది. ఇవి అవయవాన్ని శుభ్రంగా 'కడిగి', రోగనిరోధక వ్యవస్థకు దాన్ని ఓ గ్రూప్‌నకు చెందినదని కనిపించేలా చేస్తాయి. అయితే ఇలాంటి అవయవాలు శరీరం లోపలి రోగనిరోధక వ్యవస్థకు తట్టుకొని, మనగలుగుతాయా? ఎట్టకేలకు దీనికీ సమాధానం దొరికింది. ఒక జీవన్మృతుడికి వారి కుటుంబసభ్యుల అంగీకారంతో ఓ గ్రూపుగా మార్చిన కిడ్నీని మార్పిడి చేయగా.. అది విజయవంతంగా పనిచేయటం మొదలెట్టింది. రెండు రోజుల వరకూ శరీరం కిడ్నీని తిరస్కరిస్తున్న సూచనలేవీ కనిపించలేదు. మూడో రోజున స్వల్పంగా తిరస్కరిస్తున్న సూచికలు కొన్ని కనిపించినా కిడ్నీ అంత ఎక్కువగా దెబ్బతినకపోవటం గమనార్హం. శరీరం అవయవాన్ని తట్టుకునే ప్రక్రియను ఆరంభిస్తున్న సంకేతాలనూ పరిశోధకులు గుర్తించారు. మనిషి నమూనా మీద ఇలాంటి ప్రయోగం నిర్వహించటం ఇదే తొలిసారని.. అవయవం దీర్ఘకాలం మనటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇది లోతైన అవగాహన కలిగించగలదని పరిశోధకులు చెబుతున్నారు.


**ఇతర అవయవాలకూ..**


ఎంజైమ్‌లతో యాంటీజెన్లను తొలగించే ప్రక్రియ ఒక్క కిడ్నీలకే కాదు. ఇతర అవయవాలకూ వర్తింపజేయొచ్చు. ఇప్పటికే ఊపిరితిత్తుల మీద ఇది సాధ్యమేనని ప్రయోగశాలలో నిరూపితమైంది. కాబట్టి మున్ముందు కాలేయం, గుండె వంటి ఇతర అవయవాల మార్పిడికీ ఉపయోగపడగలదని పరిశోధకులు ఆశిస్తున్నారు.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- **క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**
- **మానవ పరమైన తప్పిదాలకు చెక్**
- **వైద్యుల పని సులభతరం**
- **దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**
- **రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**
- **వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



# క్యాట్ కూడా సమంతలా పాట పాడుతుందే!

కత్రినా కైఫ్ వెండి తెరపై కనిపించి ఏడాదిన్నర దాటింది. %-%మేరీక్రిస్మస్%-% అనంతరం అమ్మడు ఇంతవరకూ మరో కొత్త ప్రాజెక్ట్ కమిట్ అవ్వలేదు. మరి ఇంత గ్యాప్ ఎందుకు తీసుకున్నట్లు? అవకాశాలు రాక గ్యాప్ ఇచ్చిందా? వచ్చినా వద్దనుకుందా? లేక నచ్చిన కథలు రాకపోవడంతో వెయిట్ చేస్తోందా? లాంటి ఎన్నో సందేహాలు నెటి జనుల్లో వ్యక్తమవుతున్నాయి. కత్రినా బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో ఒకరు. ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి? అమ్మడు తలుచుకుంటే స్టార్ హీరోలతో సినిమాలు చేయగలదు. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం.నటిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. ఎన్నో పరిచయాలు..ఎంతో మంది దర్శక, నిర్మాతలకు కావాల్సిన నటీమణి. అలాంటి నటికి అవకాశాలు రాకపోవడం అంటూ ఏదీ ఉండదు. సాధారణంగా మనసుకు నచ్చిన పాత్రాలు రాకపోవడం అన్నది జరుగుతుంది. ఈ క్రమంలో కొత్త ప్రాజెక్ట్ లు డిలే అవుతుంటాయి. ఇది ఓ ప్రధాన కారణం కావొచ్చు అన్నది కొంత మంది నెటి జనుల్లో నిన్నటి వరకూ ఉన్న అభిప్రాయం.




అయితే కత్రినా వెర్షన్ మాత్రం మరోలా కనిపిస్తోంది. అమ్మడు సమంతలా కొత్త పల్లవి అందుకుంది.ఇకపై తాను కూడా సెలక్టివ్ గా ఉంటానని...మనసుకు బాగా నచ్చితే తప్ప కొత్త సినిమాలేవి చేయకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో పాత్రలను పోషించానని..ఇకపై తాను ఏ పాత్ర పోషించిన అది ఎంతో ప్రత్యేకంగా ఉంటే తప్ప కమిట్ అవ్వనంటోంది. అలాంటి పాత్రలు వచ్చే వరకూ ఎదురు చూస్తాను తప్ప! ఆలస్యమవుతోందని కంగారు పడి కొత్త సంతకాలు చేసేయనంటోంది. ఈ నేపథ్యంలో గతంలో ఎదురైన పరాభవాలను గుర్తు చేసుకుంది.

కెరీర్ ఆరంభంలో దొర్లిన తప్పిదాలను కవర్ చేసుకోవడానికి చాలా సమయం పట్టిందని...మళ్లీ అలాంటి తప్పు చేయకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. నటిగా ప్రేక్షకుల మనసులో గొప్ప స్థానం సంపాదిం చాలంటే .. చేసే పాత్రలు కూడా అంతే గొప్పగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. మరి క్యాట్ ఆశించినట్లు ఆ రకమైన పాత్రలు బాలీవుడ్ లో సాధ్యమవుతుందా? లేదా? అన్నది చూడాలి.



# దీపికా పదుకొణే తీరు అక్కడా అంతేనా!



దీపికా పదుకొణే ఇప్పుడు సంచలనంగా మారిన పేరు. %-%స్పిరిట్%-% చిత్రానికి నో చెప్పడం..అటుపై %-%కల్కి 2%-% నుంచి నిర్మాణ సంస్థ తొలగించడంతో? నెట్టింట టార్గెట్ అయింది. ఎలాంటి కారణాలతో అవకాశాల్ని వదులుకుంది? అన్నది పక్కన బెడితే? ఎవరి వాదనలు వాళ్లు వినిపిస్తున్నారు. ఈ విషయంలో దీపిక కూడా ఎంత మాత్రం తగ్గలేదు. తనవైపు నుంచి తాను చెప్పాలనుకున్నది ప్రత్యక్షంగానో..పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేస్తుంది. కానీ వేళ్లన్నీ తప్పంతా దీపిక వైపే చూపిస్తున్నాయి. ఇదంతా టాలీవుడ్కి సంబంధించిన ఎపిసోడ్. తన భాష కాదు.

**ఆ స్థానంలో కృతి సనన్:**

తాను లాంచ్ అయిన పరిశ్రమ కాదు కాబట్టి అలా అనుకోవచ్చు. మరి బాలీవుడ్ లోనూ అమ్మడు ఇదే తీరుతో ఉందా? అంటే అవుననే ఓ వార్త వెలుగులోకి వచ్చింది. ఓ ప్రాజెక్ట్ విషయంలో దీపిక తెలుగు సినిమాలను రిజెక్ట్ చేసినట్లే హిందీ చిత్రాన్ని రిజెక్ట్ చేసిందన్న వార్త వెలుగుకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. %-%కాక్ టెయిల్%-% కి సీక్వెల్ గా %-%కాక్ టెయిల్ 2%-%ని ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ కపూర్, అమితాబచ్చన్, సంజయ్ దత్ , రష్మికా మందన్నా, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో మాతృకను తెరకెక్కించిన హెూమీ అడజానియా తెరకెక్కిస్తున్నారు. అయితే ఇందులో కృతిసనన్ ఎంపికైన పాత్రకు తొలుత దీపికనే హెూమీ అడిగారుట.

**అంతా కొత్త వారైనా అవకాశం:**

మాతృకలో నటించింది దీపిక కావడంతో అదే పాత్రను ఆమెతో కొనసాగిస్తే బాగుంటందని భావించి దీపిక ముందుకెళ్లారుట. కానీ ఆ పాత్ర తానిప్పుడు చేయలేనని సున్నితంగా తిరస్కరించినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి పార్ట్ 2 లో నటీనటులంతా కొత్త వారే. మొదటి భాగంలో నటించిన వారెవ్వరు లేరు. కానీ దిపక రోల్ ఒక్కటే కంటున్యూ చేయాలనే ఆలోచనతో ఆమె దగ్గరకెళ్తే తిరస్కరణ ఎదురైంది. మొదటి భాగంలో దీపిక వెరోనికా మిలానే పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ పాత్రలో అమ్మడు ఒదిగిపోయింది. ఆద్యంతం ఆకట్టుకుంది.

**రెండు సినిమాలతో బిజీ:**

అయితే దీపిక రిజెక్షన్ వెనుక మరో కారణం కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాకు గాను అమ్మడు పారి తోషికం ఎక్కువగా అడిగిందని...కానీ తాను డిమాండ్ చేసినంత ఇవ్వలేనని దర్శకుడు చెప్పడంతో? స్కిప్ కొట్టిందన్నది మరో ప్రచారం. మరి ఇందులో నిజా నిజాలు బయటకు వస్తే గానీ క్లారిటీ రాదు. ప్రస్తుతం దీపికా పదుకొ బన్నీ22 వ చిత్రంలో మెయిన్ లీడ్ పోషిస్తోంది. దీంతో పాటు బాలీవుడ్ లో షారుక్ ఖాన్ నటిస్తోన్న %-%కింగ్%-% చిత్రంలోనూ నటిస్తోంది.